క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం రూరల్: మున్సిపాలిటీలోని 27వ బ్లాక్ కౌన్సిలర్ షేక్ భాను తల్లికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.20 లక్షల చెక్కును నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుక్రవారం తన నివాసంలో అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలీమ్, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, పార్టీ నాయకుడు నాలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: పొదిలికి చెందిన షావుద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు మంజూరయ్యాయి. శుక్రవారం మార్కాపురంలో ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు చేతుల మీదుగా కుటుంబ సభ్యుడు ఖాదర్‌బాషాకు చెక్కు పంపిణీ చేశారు. ఆయన సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే అన్నాకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్



ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్ కిరణ్

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా ఈ.కిరణ్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధుల సహకారంతో మార్కాపురం పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాగా ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన కమిషనర్ డి.రవీంద్ర ఒంగోలు కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.

నేడు మన ఊరికి మన చంద్రశేఖరన్న!

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పెద్దమంతనాల, నల్లగుంట్లలో మన ఊరికి మన చంద్రశేఖరన్న కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని పెద్ద మంతనాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని చెప్పారు.

సానికొమ్ము ఆర్థిక సాయం

దర్శి: మండలంలోని పులిమివారిపల్లెలో అకస్మికంగా మృతి చెందిన మాగులూరి పిచ్చయ్య కుటుంబానికి నెడ్‌క్యాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తిరుపతిరెడ్డి తెలిపారు. వారి కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన తాటిపర్తి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: స్థానిక పోలీసుస్టేషన్ ఎదురుగా ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం హర్షించదగిన విషయమన్నారు. చలివేంద్రంలో నీటితో పాటు మజ్జిగ కూడా ఉచితంగా ఏర్పాటు చేయడంతో పేదలకు ఉపశమనం కలుగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, మహిళా నాయకురాలు ఉడుముల అరుణ పాల్గొన్నారు.

ఇద్దరి మధ్య ఘర్షణ

అర్ధవీడు (కంభం): ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని కాకర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఆటో డ్రైవర్ కలగొట్ల చెన్నయ్యకు కోటేశ్వరరావుకు గొడవ జరిగింది. కొద్ది సేపటి తర్వాత కోటేశ్వరరావు అతని సోదరుడితో కలిసి ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో చెన్నయ్య కాలు విరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి కేసు దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థుల భవిష్యత్తుపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి

- మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- జగనన్న విద్యాదీవెన పథకం చెక్కు విడుదల



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పక్కన షంషేర్ ఆలీబేగ్

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో జగనన్న విద్యాదీవెన పథకం చెక్కు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ ఇతర కోర్సులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత జగనన్న విద్యాదీవెన పథకం కింద వారి ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా పామర్రులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిధులు విడుదల చేసిన అనంతరం.. నియోజకవర్గ విద్యార్థులకు ఎమ్మెల్యే చెక్కు అందించారు. నియోజకవర్గంలో మొత్తం 98 కళాశాలల్లో చదువుతున్న 5337 మంది విద్యార్థులకు సంబంధించి 4,861 మంది తల్లుల ఖాతాల్లో రూ.3,89,07,466ను విడుదల చేశారు. ఏఎంసీ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మి, ఏఎస్‌డబ్ల్యుఓ అరుణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, డైరెక్టర్ మీర్జా మసూద్‌ఆలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యకు పెద్ద పీట వేసిందని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జబ్బార్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. కమిషనర్ వి.శ్రీనివాసరావు, వార్డెన్లు బాబూరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



సిద్ధం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు, పక్కన నాయకులు

మార్కాపురం: ఈనెల 10వ తేదీన మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద సిద్ధం ఎన్నికల సభను విజయవంతం చేయాలని మార్కాపురం వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం తన నివాసంలో మార్చి 10వ తేదీన నిర్వహించనున్న సిద్ధం సభ వాల్‌పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యే ఈ సభకు మార్కాపురం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను ప్రజలందరూ గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు సీఎం వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేయనున్నారని, మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షంషేర్ ఆలీ బేగ్, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ డైరెక్టర్లు పీఎల్‌పీ యాదవ్, డాక్టర్ మక్బుల్ బాషా, కౌన్సిలర్లు సలీమ్, సిరాజ్, పత్తి కృష్ణ, గుంటక వెంకటరెడ్డి, నాలి కొండయ్య, అమీరుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ



మాజీ ఎమ్మెల్యే ఉడుములకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ సుగుణమ్మ

కొనకనమిట్ల: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సుగుణమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె మద్దిపాడు నుంచి బదిలీపై కొనకనమిట్లలో నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎ.శ్రీనివాసమూర్తి గుంటూరు జిల్లాకు బదిలీ అయిన విషయం తెలిసిందే. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణయాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

వైఎస్సార్ సీపీ విజయం కోసం కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే ఉడుముల



నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

అర్ధవీడు (కంభం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని బొల్లుపల్లి, పాపినేనిపల్లి, అర్ధవీడు, దొనకొండ గ్రామాల్లో ఆయన పర్యటించి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు, కులమతాలకతీతంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరవేస్తూ సంక్షేమ ప్రదాతగా నిలిచారన్నారు. టీడీపీ పాలనలో సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు. గిద్దలూరులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డిని గెలిపించుకోవడంతో పాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమార్, మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతిరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రమేష్, సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, గోపాల్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

జెడ్పీటీసీ కుటుంబ సభ్యులకు బూచేపల్లి పరామర్శ



గ్రేసమ్మకు నివాళులర్పిస్తున్న బూచేపల్లి

ముండ్లమూరు: స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు తాతపూడి రత్నరాజు కుటుంబ సభ్యులకు వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శుక్రవారం పరామర్శించారు. రత్నరాజు పెద్దమ్మ తాతపూడి గ్రేసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి గ్రామానికి చేరుకొని గ్రేసమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, నాయకులు బంకా నాగిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర రెడ్డి, అంబటి వెంకటేశ్వరరెడ్డి, బిజ్జం కృష్ణారెడ్డి, తాతపూడి శాంతకుమార్, పాలెపోగు డగ్లస్, దేవయ్య, ఎలీషా, రవీందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ ఉన్నారు.

దర్శి: పట్టణంలోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు బాదిరెడ్డి చెన్నారెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

- బూచేపల్లి శివప్రసాదరెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బూచేపల్లి

దర్శి: రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక గడియారం స్తంభం సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. తహసీల్దార్ సుజాత, రోటరీ క్లబ్ అధ్యక్షుడు అలవల అంజిరెడ్డి, సెక్రటరీ మర్తల భాస్కరరెడ్డి, ట్రెజరరీ ఎదురు నారాయణరెడ్డి, నెడ్ క్యాప్ డైరెక్టర్, న్యూమెంబర్ డెవలప్‌మెంట్ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, సభ్యులు వెన్నపూస పేరిరెడ్డి, కర్లా భాస్కర్ రెడ్డి, సోము దుర్గారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, కొత్త మారం సత్యనారాయణరెడ్డి, చెమిరెడ్డి రాజారెడ్డి, రాజ కేశవరెడ్డి, కట్టికోట హరీష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



మార్కాపురం: పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

మార్కాపురం: ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం మార్కాపురం పట్టణంలో పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన 7 కేంద్రాల్లో పరీక్షకు 1400 మంది విద్యార్థులు హాజరయ్యారు. రెడ్డి మహిళా కళాశాల, ఎస్‌వీకేపీ కళాశాల, సాధన, వాగ్దేవి తదితర సెంటర్లలో పట్టణ ఎస్సై అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంట్ అధికారులు పర్యవేక్షించారు.

దొనకొండ: స్థానిక జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షల చీఫ్ షేక్ ఖాదర్‌వలి, డిపార్ట్‌మెంట్ అధికారి చెన్నయ్య పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా జరిగాయి. కురిచేడు, దొనకొండ కళాశాల విద్యార్థులు 116 మంది హాల్ టికెట్లు పొందారు. 28 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 88 మంది విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాశారు.

కంభం: ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 331 మందిని కేటాయించగా ఐదుగురు గైర్హాజరై 326 మంది హాజరయ్యారు, కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 390 విద్యార్థులకు 31 మంది గైర్హాజరై 359 మంది, వాసవీ జూనియర్ కళాశాలలో 329 మందికి 37 మంది గైర్హాజరై 292 మంది, సీఎల్ఆర్‌లో 399 మందికి 14 మంది గైర్హాజరై 385 మంది, గౌతమిలో 289 మంది విద్యార్థులకు 11 మంది గైర్హాజరై 274 మంది హాజరైనట్లు క్లస్టోడియన్ అధికారి గర్ల ప్రభాకర్ తెలిపారు. అర్ధవీడు మండలంలో అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సెంటర్ కేటాయించగా 153 మంది విద్యార్థులకు 9 మంది గైర్హాజరై 144 మంది హాజరయ్యారు.

ఎన్నికలకు సంసిద్ధం కావాలి



అన్నవరం గ్రామంలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

పొదిలి రూరల్: రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని మండల వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అన్నవరం, ఆముదాలపల్లి,తలమళ్ల, ,గోగినేనివారిపాలెం, ఉప్పలపాడు, ఏలూరు గ్రామాల్లో పొదిలి మండల నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. చిన్నపాటి విబేధాలను పక్కన పెట్టి, అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. త్వరలోనే అన్నా రాంబాబు గ్రామాల్లో పర్యటిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, డి.శ్రీనివాసరెడ్డి, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వినోద్, గిరిబాబురెడ్డి, కె.శ్రీనివాసరావు, ముక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కలిసి పని చేసి విజయం సాధిద్దాం

- వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

తాళ్లూరు (ముండ్లమూరు): రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దామని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని తూర్పుగంగవరంలో శుక్రవారం రాత్రి గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తొలుత గుంటిగంగా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఆదాం షరీఫ్, జేసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీను, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరరెడ్డి, జక్కుల రామకృష్ణ, సర్పంచ్ చాట్ల నాగమణి, నాయకులు చాట్ల ఇమ్మానియేలు, మందా శ్యాంసన్, చిమటా సుబ్బారావు, గుజ్జుల యోగిరెడ్డి, వై.కాశిరెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి, పి.దేవదానం పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

పొదిలి: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పలపాడు పీహెచ్‌సీ డాక్టర్ సుగుణకుమార్ కోరారు. శుక్రవారం వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సుగుణకుమార్ మాట్లాడుతూ.. మండల, నగర పంచాయతీ స్థాయిలో 47 పల్స్‌పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శరత్‌కుమార్, సీహెచ్ఓ విజయలక్ష్మి, పీహెచ్ఎన్ నాగమణి, సూపర్‌వైజర్ మెరీనా పాల్గొన్నారు.

మంగినపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

దొనకొండ: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాచగొర్ల మహేష్ తెలిపారు. మండలంలోని మంగినపూడి సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి సునీత పర్యవేక్షణలో వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు.

పుల్లలచెరువు: అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులకు శ్రీకారం చుట్టినట్లు ఎంపీడీవో విలియమ్స్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చాపలమడుగు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు.

అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నీటి సమస్య

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



నీటి సమస్యపై అధికారులతో మాట్లాడుతున్న తాటిపర్తి

యర్రగొండపాలెం: అధికారులు గ్రామాల్లో పర్యటించి నీటి సరఫరాపై పర్యవేక్షణ చేయకపోవడం వల్లే నీటి సమస్య తలెత్తిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన నీటి సమస్యపై సమీక్షించారు. నియోజకవర్గంలో ఉన్న 96 పంచాయతీల్లో నీటి సమస్య ఉందని, జేజేఎం కింద మంజూరైన 23 పనుల్లో వీరయపాలెంలో ఒక్క పని మాత్రమే పూర్తయిందని, అదికూడా ప్రజల దాహార్తి తీర్చడం లేదన్నారు. జేజేఎం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, లేకుంటే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తపల్లిలో సర్పంచ్ బోరు వేశారని, ఆ బోరులో తాను మోటారు బిగిస్తే నీరు వస్తుందని, చెన్నరాయునిపల్లెలో రోడ్డు వెంట ఉన్న ట్యాంకుకు సంబంధించిన మోటారు చెడిపోయి దాదాపు 8 నెలలు కావస్తోందని, దాన్ని మరమ్మతులు చేయించకుండా వదిలి వేయడంతో ఆ గ్రామంలో నీటి సమస్య ఉత్పన్నమైందని, ప్రతి పంచాయతీలో ఇటువంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ ఆలీ, డీఈ డి.నవకిషోర్, ఏఈలు హనుమాన్‌బాబు, డి.భ్రమరాంబ, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, నాయకులు ఏకుల ముసలారెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సీఎం పర్యటన కోసం స్థలాలను పరిశీలించిన ఏఎస్పీ



ఏఎస్పీతో చర్చిస్తున్న తాటిపర్తి

యర్రగొండపాలెం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 6న యర్రగొండపాలెం రానున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభకు పలు ప్రాంతాల్లోని స్థలాలను అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. స్థానిక మార్కాపురం రోడ్డు, పుల్లలచెరువు రోడ్డు, త్రిపురాంతకం రోడ్డు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంతాల్లోని స్థలాలను ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పరిశీలించారు. ఆయన వెంట మార్కాపురం డీఎస్పీ బాలసుందరం, శిక్షణ డీఎస్పీ షేక్ షబాజ్ అహ్మద్ ఉన్నారు.

ఆర్‌అండ్‌బీ బంగ్లా అభివృద్ధికి రూ.1.21 కోట్లు



శంకుస్థాపన చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం శంకుస్థాపన చేశారు. కాంపౌండ్ వాల్‌తో పాటు వాచ్‌మెన్ క్వార్టర్, ఇంటర్నల్ సీసీ రోడ్డు, బంగ్లా మరమ్మతులు, అదనపు గది నిర్మాణానికి రూ.1.21 కోట్లు మంజూరయ్యాయని ఏఈ ఆర్.సందీప్‌నాయక్ తెలిపారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 40 కుటుంబాలు



నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుతున్న తాటిపర్తి

యర్రగొండపాలెం: పెద్దదోర్నాల మండలం రామచంద్రకోటకు చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో శుక్రవారం చేరాయి. వివిధ పార్టీలకు చెందిన వీరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రామచంద్రకోటలో జగనన్న బలపరచిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

నేడు వెలుగొండలో వస్తు విక్రయ వేలం

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పలు రకాల వస్తువులు విక్రయించుకునేందుకు శనివారం వెలుగొండస్వామి దేవస్థానంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పూజా ద్రవ్యాలు, కొబ్బరికాయలు అమ్ముకునేందుకు, కొబ్బరి చిప్పలు పోగుచేసుకునేందుకు, అలాగే బ్రహ్మోత్సవాల ముందు రోజు నుంచి వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాల ముందు వరకు తలనీలాలు పోగుచేసుకునే హక్కులకు వేలం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ.10 వేల ధరావత్తు చెల్లించాలని పేర్కొన్నారు. వేలం పూర్తయిన వెంటనే హక్కుదారులు పూర్తి మొత్తాన్ని చెల్లించాలని స్పష్టం చేశారు. వివరాలకు 80999 49996ను సంప్రదించాలని ఈఓ చెన్నకేశవరెడ్డి సూచించారు.